RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 61 | మంగళవారం 30 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అంత్యక్రియలు.. భారత్ తరఫున హాజరు కానున్న కేంద్ర మంత్రి!

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు భారత్ తరఫున విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా హాజరుకానున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మంత్రి పబిత్రతో పాటు బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు రావాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో భారత్ తరఫున కేంద్ర మంత్రి, బిహార్ గవర్నర్ ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా జన్మస్థలమైన మష్హాద్ నగరంలోనే జులై 4న ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే.

వార్త 2లో

# భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుంది

### డేటా ఆధారిత నిర్ణయాలే 'వికసిత్ భారత్'కు పునాది

### ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా

2 లో..



భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుందని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ మిశ్రా స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన త్రైమాసిక, వార్షిక స్థూల దేశీయోత్పత్తి గణాంకాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన 20వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠమైన రికవరీని సాధించిందని మిశ్రా అన్నారు.






## జైపుర్‌లో విషాదం.. గోడ కూలడంతో ముగ్గురు కార్మికుల మృతి

రాజస్థాన్ జైపుర్‌లోని చందవాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా.. కూలీలతో సహా 12 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది: శివరాజ్‌సింగ్



2

తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని పేర్కొన్నారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు.



2

## వర్షం ఎఫెక్ట్.. మధిర రైతు ఆశీర్వాద సభ రద్దు.. హైదరాబాద్‌కు షిఫ్ట్

## డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని మా అనుమానం: కవిత



2

దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ వేదికగా కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని.. వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు.

2



## 'అయోధ్య విరాళాల కేసు నిందితుల తరఫున ఎవరూ వాదించొద్దు


## ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతుల సంస్కృతికి ప్రతీక

2



ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతుల సంస్కృతికి ప్రతీక అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు (సోమవారం) కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులతో కలిసి మంత్రి పొన్నం దుక్కి దున్ని విత్తనాలు చల్లారు.

2



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లేజర్ లైట్ల కలకలం..

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం అర్ధరాత్రి లేజర్ లైట్లు కలకలం రేపాయి. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానం హైదరాబాద్‌కు చేరుకుని ల్యాండింగ్‌కు సిద్ధమైంది

## నితిన్ నబీన్ బిహార్ మైండ్ సెట్ క్లియర్‌గా కనిపిస్తోంది: చామల

హైదరాబాద్:

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కు తెలంగాణ రాజకీయాలపై అవగాహన లేదని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నితిన్ నబీన్ బిహార్ మైండ్ సెట్ క్లియర్ గా కనిపిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తెలంగాణను ఎటిఎమ్ లా వాడుకున్నారని చెప్పారని తెలియజేశారు. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి కాదా? అని 2014 బిజెపి మేనిఫెస్టోలో ఎన్ని ఉద్యోగాలిస్తామన్నారు? ఎన్ని ఇచ్చారు? అని చామల ప్రశ్నించారు. అజెండానే లేని బిజెపి..తెలంగాణ జెండా ఎలా ఎగరేస్తుంది? అని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.



2



## జీవితం.. వందమీటర్ల పరుగుపందెం కాదు.. మన ఓపికకు పరీక్ష : నితిన్ నబీన్

# భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుంది

## ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అంత్యక్రియలు.. భారత్ తరపున హాజరు కానున్న కేంద్ర మంత్రి!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు భారత్ తరపున విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా హాజరుకానున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మంత్రి పబిత్రతో పాటు బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు రావాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో భారత్ తరపున కేంద్ర మంత్రి, బిహార్ గవర్నర్ ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా జన్మస్థలమైన మష్హాద్ నగరంలోనే జులై 4న ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి రోజు జరిగిన దాడిలోనే ఖమేనీ కన్నుమూశారు. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌ను ముందుండి నడిపించారు. ఖమేనీ స్మృత్యర్థం కోమ్ నగరంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖమేనీ అంత్యక్రియలపై తొలి నుంచీ కొంత సందిగ్ధత నెలకొంది. జూన్‌లో అంత్యక్రియలు పూర్తవుతాయని మొదట్లో వార్తలు వెలువడ్డాయి. అయితే, జులైలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వ మీడియా ఇటీవల ధ్రువీకరించింది. అంత్యక్రియలకు దాదాపు 20 మిలియన్ల మంది హాజరుకానున్నట్టు ఇరాన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కూడా ఇరాన్‌కు వెళ్లే అవకాశం ఉంది. ఇక అయతొల్లా ఖమేనీ అనంతరం ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీ ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉన్నారు. అయితే, ఆయన ఎక్కడున్నారనే దానిపై స్పష్టత లేదు. మొజ్తాబా ఆరోగ్యంపై కూడా పలు వార్తలు వెలువడ్డాయి. ఆయన కోమాలో ఉండే అవకాశం ఉందని సీనియర్ యూఎస్ అధికారులు పలుమార్లు తెలిపారు.

## జైపుర్‌లో విషాదం.. గోడ కూలడంతో ముగ్గురు కార్మికుల మృతి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

రాజస్థాన్ జైపుర్‌లోని చందవాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా.. కూలీలతో సహా 12 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బేస్మెంట్‌లో ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు అధికారులు. శిథిలాల్లో చిక్కుకున్న మరి కొందరు కార్మికుల కోసం రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక జిల్లా కలెక్టర్ సందేశ్ నాయక్ సహా ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది: శివరాజ్‌సింగ్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని పేర్కొన్నారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ సర్వే త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి మంత్రితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

**నిధుల వాటా విడుదల చేయండి: శివరాజ్ సింగ్**

అలాగే గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది కావాలని ఆయన ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. జులై 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్రామీణ యోజన అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిధుల వాటా సమయానికి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కోరారు.

**ఏపీపై కేంద్ర మంత్రి ప్రశంసలు..**

గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో ముందంజలో ఉందంటూ ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు కురిపించారు. వీబీజీఆర్‌ఎంఏజీఐ (ఎదీ+=పీూజీ×)కి నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ఉందన్నారు. జులై 2వ తేదీన తిరుపతిలో వీబీజీఆర్‌ఎంఏజీఐ ప్రారంభిస్తామని ప్రకటించారు. జాతీయ ప్రారంభోత్సవానికి ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (గ్రావీ+హ్) నాణ్యతలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీకి స్థానం దక్కిందని మంత్రి శివరాజ్‌సింగ్ వివరించారు.

## 'అయోధ్య విరాళాల కేసు నిందితుల తరపున ఎవరూ వాదించొద్దు'

ఇంటర్నెట్ డెస్క్:

అయోధ్య బార్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో అరెస్టైన ఎనిమిది మంది నిందితుల తరపున తమ సంఘానికి చెందిన ఏ న్యాయవాదీ కోర్టులో వాదించరాదని బార్ అసోసియేషన్ సోమవారం సంచలన తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించే న్యాయవాదులపై రూ.5 లక్షల జరిమానా విధిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాళికా శరణ్ మిశ్రా స్పష్టం చేశారు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచిన రోజే నిర్వహించిన బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు. రామాలయానికి భక్తులు సమర్పించిన కానుకల దుర్వినియోగం ఆరోపణలు.. తమ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని బార్ అసోసియేషన్ తెలిపింది. అందువల్లే సభ్యులంతా ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. భవిష్యత్తు కార్యాచరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామంది. ఇదే సమావేశంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా, ఆలయ నిర్మాణ ఇన్‌ఛార్జి గోపాల్‌రావుపై కేసు నమోదు చేయాలని కూడా బార్ అసోసియేషన్ తీర్మానించింది. వీరంతా మరో మూడు రోజుల్లో అయోధ్యను వీడాలని, లేనిపక్షంలో నగరమంతా బంద్ చేపట్టి, ఆలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించింది. కాగా.. 2005లో రామ జన్మభూమి తాత్కాలిక ఆలయంపై జరిగిన ఉగ్రదాడి కేసులోనూ నిందితుల తరపున వాదించబోమని నాడు ఇదే బార్ అసోసియేషన్ ప్రకటించింది.

## డేటా ఆధారిత నిర్ణయాలే 'వికసిత్ భారత్'కు పునాది ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుందని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ మిశ్రా స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన త్రైమాసిక, వార్షిక స్థూల దేశీయోత్పత్తి గణాంకాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన 20వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠమైన రికవరీని సాధించిందని మిశ్రా అన్నారు.

**డేటా ఆధారిత నిర్ణయాలే 'వికసిత్ భారత్'కు పునాది**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం సాక్ష్యాధారాలు, కచ్చితమైన డేటా ఆధారంగానే ఉంటుందని పీకే మిశ్రా వివరించారు. 'మనం సాధించే ప్రగతిని, పథకాల అమలును నిరంతరం కొలవడానికి డేటా ఎంతో అవసరం. 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్)




లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ డేటా ఆధారిత నిర్ణయాలే దిక్సూచిగా మారనున్నాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం.. ప్రభుత్వ శాఖలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా భారీ మొత్తంలో డేటా అందుబాటులోకి వస్తోందని మిశ్రా చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖల డిజిటల్ కార్యకలాపాల ద్వారా జనరేట్ అవుతున్న డేటాను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం పలు అంశాలపై దృష్టి సారించిందని మిశ్రా తెలిపారు. విభిన్న శాఖల డేటాను ఒకదానితో ఒకటి అనుసంధానించేలా చేయడం, సంప్రదాయ సర్వే డేటాతో ఈ అడ్మినిస్ట్రేటివ్ డేటా సరిపోలేలా నాణ్యతను మెరుగుపరచడం, అధికారిక గణాంకాల పరిధిని విస్తృతం చేస్తూ నమ్మకమైన సమాచారాన్ని అందుబాటులోకి తేవడం వీటి ప్రధాన ఉద్దేశమని మిశ్రా వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, మానవ వనరులు నిర్ణయాలను మరింత సమగ్రంగా, వేగంగా తీసుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత అద్భుతమైన అవకాశాలను కల్పిస్తుందని మిశ్రా అభిప్రాయపడ్డారు. అయితే, అదే సమయంలో సాంకేతికతను సరిగ్గా ఉపయోగించుకునేలా మానవ వనరుల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందించే ఫలితాలను క్షేత్రస్థాయిలో సరిచూసుకోవడం కూడా అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## వర్షం ఎఫెక్ట్.. మధిర రైతు ఆశీర్వాద సభ రద్దు.. హైదరాబాద్‌కు షిఫ్ట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఖమ్మం జిల్లా మధిరలో రేపు(మంగళవారం) జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దైంది. వర్షాల కారణంగా సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో మధిరలో జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభలో మార్పులు చేశారు. రేపు సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతుభరోసా పంపిణీ సదస్సు నిర్వహించనున్నారు. ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి.. రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో రేపు రైతు ఆశీర్వాద సభ జరగాల్సి ఉంది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై.. రైతుభరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని... అందుకు తగ్గట్టుగా జగన్నాథపురంలో ఏర్పాట్లు చేశారు. అయితే, రెండు రోజులుగా కురుస్తున్న భారీగా వర్షాలకు సభా ప్రాంగణంలో పెద్దఎత్తున వరద నీరు చేరుకుంది. దీంతో సభ నిర్వహించేందుకు అవకాశం లేదని మంత్రులు, సీఎంవో కార్యాలయానికి జిల్లా అధికారులు తెలియజేశారు. దీంతో ప్రభుత్వం మధిరలో సభను రద్దు చేసి.. సభా వేదికను హైదరాబాద్‌కు మార్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రైతులు తమ తమ రైతు వేదికల నుంచి ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

## ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతుల సంస్కృతికి ప్రతీక.. మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతుల సంస్కృతికి ప్రతీక అని మంత్రి పొన్నం ప్రభాకర్ (ఽవశ్రీఖఅస్త్రుఖఙు వీఱఅఱర్‌వతీ ౹ాశీఅఖుఎ ౹ాత్తీఖుఎష్ట్రుఽఖుతీ) వ్యాఖ్యానించారు. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు (సోమవారం) హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులతో కలిసి మంత్రి పొన్నం దుక్కి దున్ని విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు పడి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో రైతులు ఉండాలని మంత్రి పొన్నం ఆకాంక్షించారు. అన్నదాతలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే అన్నదాతలు వినియోగించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతన్నలు ముందుకు సాగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని మా అనుమానం: కవిత

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ వేదికగా కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని.. వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు.

**రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయి..**

సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో కేవలం 800 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత అన్నారు. కొడంగల్‌లో తాము వెరిఫై చేస్తే 33వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని వచ్చాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 32వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈ డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని తమకు అనుమానం ఉందని చెప్పారు. కర్ణాటక నుంచి నోటు ట్రాన్స్‌ఫర్‌తో పాటు ఓటు ట్రాన్స్‌ఫర్ అయిందా అనే అనుమానం తమకు కలుగుతోందని కవిత పేర్కొన్నారు.



**రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను పరిశీలించాలి..**

ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. 'సర్' దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను వెంటనే పరిశీలించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ఏపీలో కూడా ఓటు ఉందని... ఎక్కడైనా ఒక చోటు మాత్రమే ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఇంటర్ స్టేట్ డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. ఎన్నికల సంఘానికి ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తామని కవిత పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లేజర్ లైట్ల కలకలం..

హైదరాబాద్:

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం అర్ధరాత్రి లేజర్ లైట్లు కలకలం రేపాయి. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానం హైదరాబాద్‌కు చేరుకుని ల్యాండింగ్‌కు సిద్ధమైంది. అయితే, అదే సమయంలో లేజర్ లైట్లు విమానం కాక్‌పిట్ వైపు ప్రసరించాయి. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా విమానం సురక్షితంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. లేజర్ కాంతులు పైలట్ల దృష్టిని తాత్కాలికంగా దెబ్బతీసే అవకాశం ఉంది. ల్యాండింగ్ సమయంలో ఇది అత్యంత ప్రమాదకరం. దీంతో ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. పైలట్ ఫిర్యాదు మేరకు విమానాశ్రయ అధికారులు, భద్రతా విభాగాలు ఘటనపై దర్యాప్తు ప్రారంభించాయి. లేజర్ లైట్లు ఏ ప్రాంతం నుంచి ప్రసరించాయనే అంశంపై సీసీటీవీ ఫుటేజ్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో లేజర్ లైట్ల వినియోగం అత్యంత ప్రమాదకరమని ఏటీసీ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## జీవితం.. వందమీటర్ల పరుగుపందెం కాదు.. మన ఓపికకు పరీక్ష : నితిన్ నబీన్

హైదరాబాద్:

రాజకీయాల్లోకి వచ్చాక తన భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డానని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలిపారు. చిన్నవయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏ పని చేసినా తనదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నానని, జీవితం వందమీటర్ల పరుగుపందెం కాదని, మన ఓపికకు పరీక్షని తెలియజేశారు. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే తన బలం అని వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉందని నితిన్ నబీన్ పేర్కొన్నారు. ఏ పనినైనా, ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని, నేటి యువత ఎప్పుడూ వాస్తవికత గుర్తించి పనిచేయాలని సూచించారు. రీల్స్, షార్ట్స్ చూసి ఎవరూ నిర్ణయాలు తీసుకోవద్దు అని జీవితంలో నిర్ణయం తీసుకునేందుకు సమయం తీసుకోండని సూచించారు. వాస్తవికత ఆధారంగా నిర్ణయాలు తీసుకోండని..పని మొదలుపెట్టండని, యువత..రాజకీయాల్లోకి రావాలని, వచ్చాక ఏం చేస్తారో స్పష్టత ఉండాలని అన్నారు. గతంలో తమ హక్కుల గురించి ప్రజలకు అంతగా తెలిసేది కాదని, సోషల్ మీడియా వచ్చాక ప్రజల్లో చైతన్యం పెరిగిందని చెప్పారు. హక్కుల, విధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, పార్టీలు, నాయకులు ఇచ్చిన హామీలను ప్రజలు గుర్తుంచుకుంటారని నితిన్ నబీన్ స్పష్టం చేశారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఢిల్లీ కాదు.. నేరాల గల్లీ



దేశ రాజధాని ఢిల్లీలో 2012లో జరిగిన నిర్భయ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. 2012 డిసెంబరు 16న 23 ఏళ్ల వైద్య విద్యార్థినిని కదులుతున్న బస్సులో ఆరుగురు దుండగులు దారుణంగా ఇనుపకడ్డీతో కొట్టి అత్యాచారం చేయడం, తల, పేగులకు తగిలిన గాయాలతో 13 రోజులు ఆమె మృత్యువుతో పోరాడి మృతి చెందడం ఢిల్లీ చరిత్రకు తీరని కళంకం తెచ్చిపెట్టింది. ఈ సంఘటనకు స్పందించి దేశంలో మహిళల గౌరవాన్ని కాపాడడానికి, భద్రతను నిర్ధారించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి 2013లో కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1000 కోట్ల కార్పస్ నిధిని ప్రకటించింది. ఈ సంఘటన క్రూర నేర నివారణ చట్టాల్లో సవరణలకు కూడా దారి తీసింది. అయినాసరే మహిళలపట్ల క్రూరమైన నేరాలు తగ్గడం లేదు. అత్యాచారాల రాజధానిగా ఢిల్లీకి తీరని ముద్రపడే సంఘటన గత సోమవారం వెలుగులోకి వచ్చింది. దక్షిణ ఢిల్లీలోని వలస కార్మికుని 11 ఏళ్ల కూతురు ఫుట్‌పాత్‌పై నిద్రిస్తుండగా, 24 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ ఆమెను కిడ్నాప్ చేసి హత్యాచారానికి పాల్పడ్డాడు. నేరం జరిగిన ప్రదేశంలో జరిగిన సంఘటనను పోలీసులు మళ్లీ నమూనాగా ప్రదర్శిస్తున్న సమయంలో తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నాడన్న ఆరోపణలతో ఆ నిందితుని కాళ్లపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన రాజధానికి చెడ్డపేరు తీసుకు రావడమే కాక, వలస కార్మికుల కుటుంబాలకు ఢిల్లీలో ఎలాంటి భద్రత లేదన్న భయాన్ని కూడా కలిగిస్తోంది. స్వస్థలాన్ని విడిచిపెట్టి పొట్ట చేత పట్టుకుని కూలి పనుల కోసం పట్టణాలు, నగరాలకు వలసపోయే బడుగువర్గాలకు ఇలాంటి దారుణాలు జరిగితే ఎవరు దిక్కు? ఒంటరిగా బతుకుతూ భాషా సమస్య వల్ల ఎవరికీ తమ సమస్యలను తెలియజేయలేక తరచుగా ఇబ్బందులు పడే వలస కార్మికులు స్వదేశం లోనే రెండో తరగతి పౌరులుగా బతుకుతున్నారు. అయోధ్య ఆలయానికి అంటిన అవినీతి అసంఘటిత రంగ వలస కార్మికుల బతుకులకు ఆసరా కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఈశ్రమ్ పోర్టల్ అనే జాతీయ డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా అర్హులైనవారికి రూ. 2 లక్షల ప్రమాద బీమా, సామాజిక భద్రత, వివిధ ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయి. 2025 నవంబర్ ఆఖరికి 31.4 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదయ్యారంటే సమాజంలో అసంఘటిత కార్మికుల కష్టనష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టం అవుతుంది. ఈ శ్రమ్ కార్డు ఉన్న వారికి శాశ్వత వైకల్యం కలిగినా, మరణం సంభవించినా కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు బీమాను అందిస్తుంది. పాక్షిక వైద్యానికి రూ. 1 లక్ష అందిస్తుంది. ఇదంతా బాగానే ఉన్నా ఎంతవరకు ఈ పోర్టల్ పై వలస కార్మికులకు అవగాహన ఉందో చెప్పలేం. క్షేత్రస్థాయిలో ఈ పోర్టల్ వాస్తవంగా అందుబాటులోకి వస్తే వారికి మేలు చేసిన వారవుతారు. ఢిల్లీలో జరిగిన దారుణాలు వంటి ఘోరాలకు అసంఘటిత కార్మికులు బలికాక తప్పదు. దేశం లోని అనేక ప్రాంతాల్లో వలస కార్మికులు కనీస వేతనాలు లేక, వసతులు లేక నిర్బంధంగా పనులు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించడానికి తోటి కార్మికులు విరాళాలు పోగు చేసుకోవలసిన దుస్థితి నెలకొంది. శంషాబాద్ సమీపంలో అకాల వర్షాలకు క్రేన్లు కూలి ఐదుగురు వలస కార్మికులు మృతి చెందిన సంఘటన హృదయ విదారకమైంది. తెలంగాణ లోని పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి జిల్లాలో ఎన్‌టిపిసి, ఆర్ఎఫ్సెల్, సింగరేణి, పారాబాయిల్డ్ రైస్‌మిల్లులు, ఇటుక బట్టీలు, పెట్రోలియం స్టాక్ పాయింట్లు వంటివి ఉన్నాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలను మినహాయిస్తే ఈ జిల్లాయే తెలంగాణలో ముందు వరుసలో ఉంటుంది. ఉపాధి అవకాశాలు బాగా ఉండడంతో సుమారు 70 వేల మంది వరకు వలస కార్మికులు ఉన్నారని అంచనా. ఈ కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఓవర్సీస్ మొబైలిటీ బిల్లు ద్వారా రక్షణ కల్పించాలని యోచిస్తోంది. ఉన్న వలస కార్మికుల కుటుంబాల మహిళలకు, పిల్లలకు రక్షణ లేకుంటే, అత్యాచారాలు జరుగుతుంటే ప్రజాగ్రహం చెలరేగక తప్పదు. తెలంగాణ జిల్లాలోని పెదపల్లిలో తొమ్మిదేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. వేసవి శెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఆ బాలిక ఒంటరిగా ఉండగా, ఆమెను బెదిరించి అత్యాచారం చేశాడు. ఇలాంటి అత్యాచారాలకు కఠిన శిక్షలు అమలవుతున్నా పైశాచిక ప్రవృత్తి జడలు విప్పుకుంటోంది. 2024లో కలకత్తాలో 31 ఏళ్ల మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య జరగడం, ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలతో నగరంలో నిరసన ప్రదర్శనలు సాగించడం తెలిసిందే. ఈ కల్లోలం చివరికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పతనానికి దారి తీసింది. ఇప్పుడు ఢిల్లీలో వలస కార్మికుని కుమార్తెపై హత్యాచారానికి పాల్పడిన నిందితుడ్ని త్వరగా పట్టుకుని కఠినమైన శిక్ష పడేలా చేయాలని పోలీసులపై ఒత్తిడి పెరుగుతోంది. భారతీయ న్యాయ సంహిత చట్టంలో నేరాలకు కొత్తగా మరింత కఠిన శిక్షలు విధించారు. బాధితులకు రక్షణ పెంచారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు రక్షణ కల్పించడానికి అత్యంత ప్రాధాన్యం కల్పించారు. బాధితులకు ఆస్పత్రుల్లో వైద్యసాయం అందించడం, వారి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియోల ద్వారా రికార్డు చేయడం వంటివి సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టారు. మహిళలపై జరిగే లైంగిక దాడులకు, మైనర్లపై జరిగే సామూహిక అత్యాచారాలకు జీవితఖైదు, మరణశిక్ష వంటి అత్యంత కఠినమైన శిక్షలను నిర్దేశించారు.

# ఫుడ్ డెలివరీ సంస్థలపై హోటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హొటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హొటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హొటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హొటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హొటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హొటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హొటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హొటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హొటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హొటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హొటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హొటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హొటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హొటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హొటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హొటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

**అమరావతి :**

**దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!**

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

### నవంబర్ 10 నుంచి ప్రారంభం

**న్యూఢిల్లీ :**




ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్దరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

# రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

అన్వేషణ నేత్రం

# ఈ సారి బుల్లెట్ దిగుద్ది ఇక సూర్యాపేట మిస్ కాదు

**దామన్న మాదిరిగానే కమిట్మెంట్ ఉన్న నాయకుడు సర్వోత్తమ్ రెడ్డి**

**సర్వోత్తమ్ రెడ్డి కి మంత్రుల అండదండలు మెండుగా ఉన్నాయి**

**మా అవసరం వస్తే మేం కూడా సహకారం అందిస్తాం.**

**దామన్న తనయుడు సర్వోత్తమ్ రెడ్డి గారిపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు**



గత ఎన్నికల్లో మా దామన్న తనయుడు సర్వోత్తమ్ రెడ్డి ఇంత చురుకుగా ఉంటే సూర్యాపేట మిస్ అయ్యేది కాదని ఈసారి బుల్లెట్ దిగుద్దని ఇక సూర్యాపేట మిస్ కాదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దామన్న తనయుడు సర్వోత్తమ్ రెడ్డి గురించి మాట్లాడారు. దామన్న అమరత్వం పొందే వరకు ఆయన వ్యక్తిత్వాన్ని దగ్గర నుంచి చూసిన నాయకుల్లో నేను ఒకడినని దామన్నను దూరం నుంచి చూసి పులి అని భయపడేదని కానీ దగ్గర నుంచి చూస్తేనే దామన్నకు ప్రజల పట్ల ఉన్న అంకితబావం తెలిసిందన్నారు. తనను నమ్మిన ప్రజల కోసం వందలాది ఎకరాల భూమిని, ఆస్థులను దారపోసిన ఏకైక కాంగ్రెస్



నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. దామన్న బాటలోనే ఆయన తనయుడు సర్వోత్తమ్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తానని నాన్న ఆశయాలను ముందుకు తీసుకుపోతానని ప్రజలకు అండగా ఉంటానని మీ ముందుకు వస్తున్నాడన్నారు. విజ్ఞానవంతుడు మీ కోసం నిలబడే కమిట్ మెంట్ ఉన్న వ్యక్తి సర్వోత్తమ్ రెడ్డి అని అవినీతి రహిత పాలన అందించాలనే ఆలోచనతో వస్తున్న ఇలాంటి నాయకుడికి మనమంతా అండగా ఉండాలన్నారు. ఉడత భక్తిగా నా నుంచి మా నకిరెకల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ 100శాతం అండగా ఉంటుందన్నారు. సర్వోత్తమ్ రెడ్డికి ఇప్పటికే ఉత్తమన్న అండ దండ మెండుగా ఉందని ఉత్తమన్న నాయకత్వంలో ముందుకు పోతుండని మా అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చాలా చక్కగా పని చేసుకుంటూ పోతుండనే అభిప్రాయం ఉందన్నారు. మంత్రుల అండదండలు సర్వోత్తమ్ రెడ్డి కి ఉన్నాయని ప్రజలంతా సర్వోత్తమరెడ్డిని ఆదరించి వెంట నడువాలని పిలుపునిచ్చారు.

# మెగా జాబ్ మేళాలో ఎంపికైన యువతకు ఆఫర్ లెటర్ల పంపిణీ..

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం -- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

యువత భవిష్యత్తుకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం -- హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు..

గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలలో ఎంపికైన అభ్యర్థులకు సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆఫర్ లెటర్లను ఘనంగా పంపిణీ చేశారు. ఈ










కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరుకాగా, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఎంపికైన యువతకు వారి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి మెగా జాబ్ మేళాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగం అనేది ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబ భవిష్యత్తును మార్చే శక్తిని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఉద్యోగాలు సాధించిన ప్రతి యువకుడు తన ప్రతిభతో సంస్థలో మంచి గుర్తింపు తెచ్చుకుని, మరెంతో మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 2,500 మంది యువత పాల్గొనగా, 38 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశాయని తెలిపారు. ఇప్పటికే పలువురు ఉద్యోగాల్లో చేరగా, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థులకు నేడు ఆఫర్ లెటర్లు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ట్రస్ట్ కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆఫర్ లెటర్లు అందుకున్న యువత తమకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి, ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్ట్ సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి.

**- రైతన్నల ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలి -- చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 29:**





ఏరువాక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విస్తారమైన వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, నదులు జలకళతో నిండిపోవాలని, పంట భూములు సస్యశ్యామలంగా మారి సిరుల పంటలు పండించాలని ఆకాంక్షించారు. రైతన్నల కష్టానికి తగిన ఫలితం లభించి ప్రతి రైతు కుటుంబంలో ఆనందం, సంతోషం, పండుగ వాతావరణం నెలకొనాలని కోరుకున్నారు. వ్యవసాయం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్న ఆమె, రైతుల సంక్షేమం, అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవడంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. ఏరువాక పౌర్ణమి రైతాంగ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పర్వదినమని పేర్కొంటూ, రాష్ట్రంలోని రైతులందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

-- శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,
వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం,తెలంగాణ.

# ప్రియమైన నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు, తల్లిదండ్రులకు నమస్కారం,

పిల్లలే మన దేశ భవిష్యత్తు. వారి ఆరోగ్యమే మన సంపద. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు వచ్చే పోలియో అనే భయంకరమైన అంగవైకల్యాన్ని తరిమికొట్టేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.




రెండు చుక్కలు... జీవితకాల రక్షణ.

ఈ ఒక్క చిన్న జాగ్రత్తతో మీ బిడ్డకు జీవితాంతం పోలియో సోకకుండా కాపాడుకోవచ్చు.

కావున, నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నా- 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులు, ఈరోజు మీ దగ్గరలోని గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రం లేదా పోలియో బూత్ వద్దకు వచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరుతున్నాను. ఒక బిడ్డ కూడా మిగిలిపోకుండా చూసుకునే బాధ్యత మనందరిదీ. పోలియో రహిత తెలంగాణ - పోలియో రహిత నకిరేకల్ నిర్మిద్దాం.

మీ,
వేముల వీరేశం
ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో మహిళా సమాఖ్య సంఘం కోసం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :-మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు రావడానికి మహిళా సమాఖ్య భవనాలు ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎలక్షన్.. సెలక్షన్.. కలెక్షన్.. అదే బీఆర్ఎస్ త్యాగం: సీఎం రేవంత్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 28 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో నిజమైన త్యాగాలు చేసిన వారిని పక్కనబెట్టి, బీఆర్ఎస్ ఆ త్యాగాలను తమ ఖాతాలో వేసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ త్యాగం అంటే "ఎలక్షన్.. సెలక్షన్.. కలెక్షన్" మాత్రమేనని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, తమ రెండున్నరేళ్ల పాలనపై అసెంబ్లీ వేదికగా ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

నల్లగొండ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రూ.13 వేల కోట్లతో ఆర్అండ్‌బీ శాఖ చేపట్టనున్న 6,000 కిలోమీటర్ల హ్యామ్ రోడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కనగల్‌లో హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.

తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన తర్వాత అదే స్ఫూర్తితో పదవిని త్యాగం చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని రేవంత్ పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ నేతలు తామే త్యాగాలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు.



రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి వంటి అమరవీరులను ఎలా మరిచిపోతారని ప్రశ్నించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిందని ఆరోపించారు. ఆ కుటుంబ అవినీతిని గమనించిన ప్రజలు ఇప్పటికే వారిని శాశ్వతంగా తిరస్కరించారని, మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా లేరన్నారు.

కేసీఆర్ పాలనలో మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించిన సీఎం, తమ ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.16 వేల కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి ఫామ్‌హౌస్‌ల నిర్మాణంపైనే దృష్టి పెట్టిందని ఆరోపించారు.

మూసీ ప్రక్షాళన తన జీవిత లక్ష్యమని పేర్కొన్న రేవంత్, అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ నేతలు మూసీ కాలుష్యం కంటే ఎక్కువ విషాన్ని ప్రజల్లో చిమ్ముతున్నారని విమర్శించారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా? స్పీకర్‌కు లేఖ రాయండి. మేనిఫెస్టో అమలుపై అసెంబ్లీలో అడిగినన్ని రోజులు చర్చిద్దాం" అని సవాల్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో తింటున్న సన్నబియ్యమే రాష్ట్రంలోని పేదలకు అందుతోందని, అనుమానం ఉంటే కేటీఆర్ తండాలకు వెళ్లి పరిశీలించాలని సూచించారు. పదేళ్ల పాటు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసినది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తలు వెనుకడుగు వేయలేదన్నారు. సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసిందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాళేశ్వరం పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, కాంగ్రెస్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతో ఎస్ఎల్బీసీని కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. నల్లగొండను మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రకటించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కన్నాపూర్‌లో గుడుంబా నిర్మూలనకు గ్రామ పంచాయతీ కఠిన చర్యలు -- ముగ్గురికి నోటీసులు

**జగిత్యాల రూరల్, అన్వేషణ నేత్రం, జూన్ 29:**




జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు,అక్రమ మద్యం కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ పంచాయతీ కఠిన చర్యలు చేపట్టింది. గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం మేరకు గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులకు గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి అధికారిక నోటీసులు జారీ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు, శాంతిభద్రతలు,సామాజిక వాతావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ తెలిపింది. గుడుంబా విక్రయాల కారణంగా కుటుంబాలు ఆర్థిక, సామాజికంగా నష్టపోతుండటంతో పాటు యువత చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని గ్రామసభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. నోటీసులు అందుకున్న వారు వెంటనే గుడుంబా తయారీ, నిల్వ,విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని,లేనిపక్షంలో సంబంధిత ప్రభుత్వ శాఖలైన ఎక్సైజ్,పోలీసు శాఖలకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా గ్రామ పంచాయతీ నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ, కన్నాపూర్‌ను గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అక్రమ మద్యం వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. గుడుంబా విక్రయాలు కొనసాగితే సంబంధిత అధికారులతో కలిసి కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలందరూ గుడుంబా నిర్మూలనకు సహకరించి భాగస్వాములు కావాలి అని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ పెద్దలు, మహిళలు, యువత స్వాగతిస్తూ,గుడుంబా రహిత కన్నాపూర్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# హ్యామ్ రోడ్ల ప్రాజెక్టు శంకుస్థాపనలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



**నల్లగొండ, జూన్ 28 ( అన్వేషనేత్రం ):**

నల్లగొండ జిల్లా కనగల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూ.13,006 కోట్ల వ్యయంతో 6,092 కిలోమీటర్ల మేర 441 హ్యామ్ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకాగా, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రూ.13,006 కోట్ల వ్యయంతో చేపట్టిన హ్యామ్ రోడ్ల ప్రాజెక్టు తెలంగాణ రవాణా రంగంలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 441 రహదారుల అభివృద్ధి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, సాధారణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆసక్తికర ఘటన...



ఆర్థిక సాయం కోరిన మునుగోడు మహిళకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చమత్కార స్పందన..."మునుగోడులో దానకర్ణుడు రాజగోపాల్ రెడ్డి ఉండగా నేనెందుకు?" అంటూ సరదాగా వ్యాఖ్య...మంత్రి వ్యాఖ్యలతో నాయకులు, కార్యకర్తలు నవ్వుల్లో మునిగిపోయిన వేళ సమావేశంలో ఆహ్లాదకర వాతావరణం...అనంతరం బాధితురాలికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మానవతను చాటుకున్నారు...





నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు పాల్గొని ఐదు సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్క పిల్లలు పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు పోలియో పై విజయం సాధించడం లో దేశానికి తోడ్పడండి.. మరియు బోయ సాయిలు గారు శివమ్మ తదితరులు పాల్గొన్నారు

# మధిర 'రైతు ఆశీర్వాద సభ' వర్షాల కారణంగా రద్దు




హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరగనున్న రైతు భరోసా సదస్సు సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రేపు సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం

సదస్సులో రైతుభరోసా నిధులు విడుదల

# మూసీ నది ప్రక్షాళన నా జీవిత లక్ష్యం

## వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్ బిసిని, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి .

**నల్లగొండ, జూన్ 28 ( అన్వేషనేత్రం ):**

ఎవరు అడ్డుపడినా మూసి ప్రక్షాళన చేసితీరుతామని, ఈ విషయాన్ని ఒట్టేసిచెబుతున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్ బి సి ని, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణానది జలాలను నల్గొండలో పారేలా చేస్తామని అన్నారు . ఆదివారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రం మార్కెట్ యార్డు సమీపంలో నల్గొండ -దేవరకొండ రహదారిపై రాష్ట్రవ్యాప్తంగా 13006.27 కోట్ల రూపాయల వ్యయంతో 6092.37 కిలోమీటర్ల పొడవు గల 441 రహదారుల విస్తరణ మరియు పటిష్టం చేసే హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ ను ఆవిష్కరించారు. అంతేకాక 83 కోట్ల రూపాయల వ్యయంతో మొదటి దశలో నల్గొండ పట్టణానికి తాగునీరు అందించే టి యఫ్ యు ఐ డి సి నిధుల పథకానికి శంకుస్థాపన చేశారు అనంతరం ఎన్జీ కళాశాల





మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదవి చేపట్టిన నాడు రాష్ట్రంలో 69 వేల కోట్ల అప్పులు ఉండేవని , ఆ తర్వాత రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అపులలోకి నెట్టి తెలంగాణను విధ్వంసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని, ప్రతిపక్షాలు ఎప్పుడు అడిగినా శాసనసభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మేనిఫెస్టోల పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పేదవాడి సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని, పేదవాడి గుర్తింపే" రేషన్ కార్డు" అని, పేదవాడి ఆత్మగౌరవమే "ఇందిరమ్మ ఇండ్లు" అని అన్నారు. రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయలతో మూడు కోట్ల 28 లక్షల మంది పేదలకు 6 కేజీల సన్న బియ్యం అందిస్తున్నామని, గత ప్రభుత్వం పేదోడి కలల సాకారమైన ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇచ్చామని, కాలేశ్వరం లేకున్నప్పటికీ అనేక కష్టాలు పడి రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. తెలంగాణ గురుకులాల నుండి వందలాది మంది అంబేద్కర్ లను తయారు చేసే ఉద్దేశంతో ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు గుణాత్మక విద్యను అందించాలన్న లక్ష్యంతో పాఠశాలల పునరుద్ధరణ, సౌకర్యాల ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల ఆరుట్లలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రతిభ దేశంలో మన రాష్ట్రాన్ని ముందు నిలిపేలా ఉంటుందన్న నమ్మకం ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఉపకలాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, జనగణనలో కులగలను చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. 30 నెలల్లో 70000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమదేనని చెప్పారు. మూసీ నది ప్రక్షాలనే తన జీవిత లక్ష్యం అని, దేశానికే తలమానికంగా మూసి ప్రక్షాళన చేస్తామని, ప్రపంచంలో ఎవరైనా మూసి ప్రక్షాళన చూసేందుకు వచ్చేలా మూసి ప్రక్షాళనను చేపడతామని, తాను ఒట్టేసి చెబుతున్నానని ఎవరు అడ్డుపడిన మూసి ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. నల్గొండ జిల్లాలోని ఎస్ఎల్ బి సి, డిండి ప్రాజెక్టును వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేసి నల్గొండ జిల్లాలో కృష్ణానది జలాలను పారిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 172 కోట్ల రూపాయల విలువచేసే బ్యాంకు లింకేజీ రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 13000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే గాక, మరో 10 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వీటితోపాటు, జాతీయ రహదారులు, ఇతర రహదారులు అన్నింటి కలిపి 90 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పై దృష్టి సారించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి, డిండి, నక్కలగండి వంటి ప్రాజెక్టులను తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛలను తీర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో లక్ష కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా సంక్షేమమే ఎజెండాగా తాము పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో గతంలో ఎప్పుడు చేయనంతగా 13వేల కోట్ల రూపాయలతో రహదారులపై ఖర్చు చేసేందుకు శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక సందర్భం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు 79,886 కోట్ల రూపాయలను ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో జమ చేసామని తెలిపారు. ఈ సంవత్సరం 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యాసంగిలో కొనుగోలు చేసి 19313 కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. వరి పండించడంలోనూ వరి సేకరణలోను తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. అలాగే నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే వరి ధాన్యం సేకరణలో ముందు ఉందని అన్నారు .తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 కేజీల సన్న బియ్యం ఇస్తున్నామని, ఎస్ఎల్ బి సి ని పూర్తిచేసి చరిత్ర సృష్టిస్తామని, అలాగే డిండి ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని, కృష్ణ నదిపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని, నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆధునికరిస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా 13000 కోట్ల రూపాయలతో రహదారుల పటిష్టం, విస్తరణ కార్యక్రమానికి శంకుస్థాపన చేయడం శుభసూచకమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 75 వేల కోట్ల రూపాయలకు పైగా రహదారులకై ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి



రహదారులతోపాటు, గ్రామాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, పంచాయతీ రాజ్ రోడ్లు చేపట్టనున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రీన్ఫీల్డ్ రహదారితో పాటు, బుల్లెట్ ట్రైన్ డిపిఆర్ తయారవుతున్నదని అన్నారు. నల్గొండ జిల్లా పోరాటాల గడ్డ అని, అలాంటి గడ్డ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉన్న కార్పొరేషన్ నల్గొండ అని, నల్గొండ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధికి 300 కోట్ల రూపాయలు, షాది ఖానాకు 30 కోట్ల రూపాయలు, ఏఎమ్ఆర్పి లైనింగ్ పూర్తి చేసేందుకు మరో 500 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి లింకు కెనాల్ ను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తే 80000 ఎకరాలకు నీళ్లు వస్తాయని, అయితే తమ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యను తీర్చాలని కోరారు. అలాగే డిండి ప్రాజెక్టులో ఉన్న భూసేకరణ సైతం పూర్తిచేయాలని, మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన నాలుగు ఎతిప్రతల పథకాల ను కూడా పూర్తి చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న నియోజకవర్గాలపై దృష్టి సారించాల్సిందిగా ఆయన ముఖ్యమంత్రి కివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి ,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వేముల వీరేశం ,నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేలు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి,నేతి విద్యాసాగర్, మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, ఇతర అధికారులు, ( హాజరయ్యారు.

# ప్రతి ఎకరానికి నీరు అందజేయడమే లక్ష్యం

### ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తాం

### తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన

### మూసీ ప్రాజెక్టు నుంచి కాల్వలకు నీటి విడుదల చేయడం ఆయన సంకల్పం







తెలంగాణ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం రైతులు ఆనందిస్తే ఆయనకు అమితమైన ఆనందం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారుప్రతి ఎకరానికి నీరు అందజేయడమే లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం గారు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం రత్నాపురం ఎడమకాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తామన్నారు. మూసీ ఆయకట్టు కింద పొలాలకు రెండు పర్యాయాలుగా నీరందిస్తామన్నారు. వానాకాలంలో ప్రాజెక్టు కింద 35 వేల ఎకరాల మేర సాగు నీరందుతుందన్నారు. ఈ ఏడాది వర్షాలు ఏక్కువగా ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో కురిసిన వర్షంతో మూసీ ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు చేరిందన్నారు. ప్రస్తుతం మూసీ ప్రాజెక్టులో నాలుగు టీఎంసీల నీరుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోట్ల రూపాయలతో ఎడమ కాల్వల మరమ్మతుల పనులు,క్రస్ట్‌గేట్లు ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మూసి ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎలాంటి ఆటంకాలు ఎదురైనా అధిగమించి మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని నిన్నటి సభలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారు, జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు తేల్చిచెప్పారన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలన్నది రేవంత్ రెడ్డి గారి కల అని అన్నారు.





నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు.. ప్రెస్ క్లబ్ ఫౌండర్ అధ్యక్షులు.. ఎ6 నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ రిపోర్టర్ రేపాల సతీష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

## ఘనంగా యువనేత ఇమ్రాన్ జన్మదిన వేడుకలు




**సూర్యాపేట జిల్లా జూన్ 29:**

యువనేత సయ్యద్ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాసరబాద్ క్రాస్ రోడ్ లోని అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని వారి స్నేహితులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగుల విద్యార్థి విద్యార్థులకు పండ్లు, బ్రేడ్ లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారి స్నేహితుడు భరత్ రెడ్డి మాట్లాడుతూ ఇమ్రాన్ భాయ్ యువతకు ఆదర్శంగా నిలుస్తూ సమాజ సేవను తన బాధ్యతగా భావించి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు . చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు ఇమ్రాన్ భాయ్ లో సంపూర్ణంగా ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, విక్రమ్, భరత్ గౌడ్ , ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ మండల యూత్ అధ్యక్షుడిగా శెట్టి రత్నాకర్ నియామకం



**మహబూబాబాద్ జిల్లా**

, డోర్నకల్ మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా డోర్నకల్ మండల యూత్ అధ్యక్షుడిగా శెట్టి రత్నాకర్ గారిని నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఊడుగుల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత కీలక పాత్ర పోషించాలని, డోర్నకల్ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేయాలని నూతన యూత్ అధ్యక్షుడు శెట్టి రత్నాకర్‌కు సూచించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన శెట్టి రత్నాకర్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువతను పార్టీ వైపు ఆకర్షించి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలను గ్రామ గ్రామాన చేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు నిమ్మనగంటి అనిల్ బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు బాషబోయిన సందీప్ యాదవ్ పాల్గొని నూతన యూత్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నల్లగొండలో ఎంపీ క్యాంపు కార్యాలయంలో పూజా కార్యక్రమం

**నల్లగొండ, జూన్ 29 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ ప్రకాశం బజార్‌లోని పార్లమెంట్ సభ్యుడు శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ



నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవర్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, కనగల్ మాజీ జెడ్పీటీసీలు వంగూరు లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ భూముల్ని ఉద్యమకారులకు ఇవ్వాలి: జూపల్లి కృష్ణారావు



హైదరాబాదులో వేల ఎకరాలు కబ్జాకు గురవుతున్న సందర్భంలో ఆ భూమిని తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి రావలసిన ఫలాలను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి త్వరలో కలిసి ఉద్యమకారుల డిమాండ్లను వివరిస్తానని అన్నారు. గద్దర్ నీ అవమానించారంటే తెలంగాణ రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లే :డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక గద్దర్ గారిని అవమానించారంటే రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లేనని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఈరోజు ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులను ఏరోజు గౌరవించని కెసిఆర్ మరియు వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంపై కపట ప్రేమ చూపిస్తున్నారని డాక్టరు రవి అన్నారు. కేసీఆర్ ను తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం మరియు వారి అభ్యున్నతి కోసం ఏ రోజు మాట్లాడలేదని అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రాంత అస్తిత్వం గురించి మాట్లాడవద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన 250 గజాల ఇంటి స్థలం మరియు గుర్తింపు కార్డు పింఛన్ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం. చివరి ఉద్యమ కారుని గుర్తించే వరకు మా కమిటీ చేస్తుంది: అద్దంకి దయాకర్

ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఉద్యమకాండ్లకు రావలసిన పొలాలు అన్ని అందే విధంగా తమ కమిటీ కచ్చితంగా పనిచేస్తుందని అందరికీ సముచిత న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణ గుర్తింపు కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఎండల ప్రదీప్, శ్రీనాథ్, వీణ రహీం, బోరెల్లి సురేష్,నక్క మహేష్ ,ఎ. కృష్ణ, రాములు నేత, కురుపాటి సుదర్శన్, బొర్రా సురేష్, సుందర్, కృష్ణ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

**జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల :- జూన్ 28 అన్వేషనేత్రం**

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూలై 1వ తేదీన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ ముఖ్యుల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.... రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రజలు ఆశించిన స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగడం లేదని అలాగే జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములలో నిరుపేదల గుడిసెలు వేసుకున్నప్పటికీ వారికి పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఇటీవల వరంగల్ జిల్లా గుండ్ల సింగారం గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేలాదిమంది అక్కడ గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వం బుల్డోజర్లతో నేలమట్టం చేయడమే కాక జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి పేరుతో నిర్మించిన పార్టీ కార్యాలయం కూడా నేల మట్టం చేయడం అత్యంత బాధాకరమని తక్షణమే ప్రభుత్వం వారందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ కార్యాలయాన్ని తిరిగి నిర్మాణం చేసి సిపిఐ పార్టీకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే అర్హులద్దరికీ రేషన్ కార్డులు అందించాలని ముఖ్యంగా వితంతువులకు దివ్యాంగులకు ఉపయోగలు ఎన్నికల హామీ ప్రకారం రెట్టింపు చేయాలని ఇంకా అనేక మందిరి ఎంతసేపు వరకు దరఖాస్తు చేసుకున్న వారందరిని కూడా పరిశీలన చేసి అర్హులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ూా లక్ష్మి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు.

## ప్రజల దీవెనతో సీఎం సభ విజయవంతం: పున్న కైలాష్ నేత

**నల్లగొండ, జూన్ 29 ( అన్వేషనేత్రం ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభ ప్రజల విశేష ఆదరణతో విజయవంతమైందని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు. సభను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందని ఈ సభ మరోసారి నిరూపించిందన్నారు. ప్రజాదరణను చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. సభకు భారీగా హాజరైన మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజా పాలనకు ప్రాధాన్యం ఇస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందని కైలాష్ నేత అన్నారు. ఇదే విశ్వాసంతో తెలంగాణ ప్రజలు మరోసారి రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నల్గొండ జిల్లాకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరలేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే జిల్లా అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఎస్ఎల్బీసీ టన్నెల్, నెల్లికల్-- కిష్టరాంపల్లి రిజర్వాయర్, బ్రాహ్మణవెల్లంల, చర్లగూడెం రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిరాశపరిచిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులను



పూర్తి చేసి నల్గొండ రైతులకు శాశ్వత సాగునీటి సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రజలను ఓట్లు అడిగే పరిస్థితిలో లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, ఎండీ ముంతాజ్ అలీ, మేకల రాజేందర్ రెడ్డి, దామనూరి అశోక్, చర్లపల్లి గౌతం, పగిళ్ల రాజు, వేముల గోపీనాథ్, వెంకటరత్నం, గుర్రం కోటేష్, ఎండీ అజీజ్, సయ్యద్ నాగుల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం... మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం



**నల్లగొండ, జూన్ 28 ( అన్వేషనేత్రం ):**

నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ హెలిప్యాడ్ నుంచి ఎన్జీ కళాశాల సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మేయర్ అభినందనలు తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లా కనగల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూ.13,006 కోట్ల వ్యయంతో 6,092 కిలోమీటర్ల మేర 441 హ్యామ్ రోడ్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ర్యాంప్‌వాక్‌లో ముఖ్యమంత్రి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి పాల్గొని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో నల్గొండ జిల్లాకు ఎలాంటి కొత్త అభివృద్ధి వరాలు ప్రకటిస్తారనే ఉత్కంఠ సభలో కనిపించింది. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు కీలక హామీలు ఇవ్వడంతో సభకు హాజరైన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తోందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ సీఎం ప్రసంగాన్ని పలుమార్లు చప్పట్లతో అభినందించారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తై నల్గొండ మరింత ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షించారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన విజయవంతంగా ముగిసింది.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్, నన్నెపంగా శ్రీనివాస్



**నేరేడుచర్ల :- జూన్ 28 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ఐదో వార్డులో అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో రోగనిరోధక టీకాల కార్యక్రమాన్ని కౌన్సిలర్ నన్నెపంగా శ్రీనివాస్, , కోఆప్షన్ సభ్యులు అలక శ్రవణ్ రెడ్డి అంగన్వాడీ టీచర్ ఎన్ విజయ ఆశ వర్కర్ య రమణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బంది కోరారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## శతకంతో చెలరేగిన సాయి సుదర్శన్

శ్రీలంక-ఏతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్-ఏ ఓపెనర్ సాయి సుదర్శన్(175 బంతుల్లో 19 ఫోర్లతో 132) శతకంతో చెలరేగాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవరల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది.సాయి సుదర్శన్‌తో పాటు కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్(92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. శ్రీలంక-ఏ బౌలర్లలో సుదీర రెండు వికెట్లు తీయగా.. చామిక గుణశేఖర, రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు.గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు.

## సుదీర్ఘ విరామం తర్వాత మైదానంలోకి నెయ్‌మర్

స్కాట్లాండ్‌పై 3-0 తేడాతో బ్రెజిల్ ఘనవిజయం

2026 ఫిఫా ప్రపంచకప్‌లో ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. బ్రెజిల్ దిగ్గజ ఆటగాడు నెయ్‌మర్ జూనియర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. 2026 ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నెయ్‌మర్ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై 3-0 తేడాతో బ్రెజిల్ ఘనవిజయం సాధించి, టోర్నీలో నాకౌట్ దశకు దూసుకెళ్లింది. నెయ్‌మర్ 2023 అక్టోబర్ తర్వాత బ్రెజిల్ తరఫున మళ్లీ ఇప్పుడే మైదానంలోకి వచ్చాడు. ఆ సమయంలో ఉరుగ్వేతో జరిగిన ప్రపంచకప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లో అతనికి మోకాలికి తీవ్రమైన గాయం అయింది. ఆ తర్వాత ఇటీవలే పిక్క గాయం కూడా వేధించింది. దీంతో అతను దాదాపు రెండేళ్లపాటు ఆటకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవల ఫిట్‌నెస్ సాధించిన నెయ్‌మార్ స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో 76వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మథ్యూస్ కున్హా స్థానంలో మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ సమయంలో అభిమానుల కరతాళ ధ్వనులు ఈ మ్యాచ్‌కే హైలైట్. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా నెయ్‌మర్ తన అంతర్జాతీయ కెరీర్‌లో ఒక మైలురాయిని అందుకున్నాడు. ఇది అతనికి నాలుగో ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంట్. అంతకుముందు అతను 2014, 2018, 2022 ప్రపంచకప్ ఎడిషన్లలో ఆడాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ మొదటి నుంచీ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బ్రెజిల్ స్టార్ ప్లేయర్ వినీషియస్ జూనియర్ ఫస్ట్ హాఫ్‌లోనే రెండు సూపర్ గోల్స్‌తో మెరిశాడు. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిమిషంలోనే జట్టుకు తొలి గోల్ అందించాడు. హాఫ్-టైమ్‌కు కొద్ది నిమిషాల ముందు హెడర్ ద్వారా రెండో గోల్ చేసి బ్రెజిల్‌ను 2-0తో ఆధిక్యంలో నిలిపాడు. ఆ తర్వాత సెకండ్ హాఫ్‌లో మథ్యూస్ కున్హా మూడో గోల్ సాధించడంతో బ్రెజిల్ 3-0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ రెండు గోల్స్‌తో వినీషియస్ రికార్డును సొంతం చేసుకున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## - కలెక్షన్లు రాబడుతున్న మా ఇంటి బంగారం

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రదర్శన కనబరుస్తుంది. విడుదలైన తొలి వారంలోనే ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'మా ఇంటి బంగారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. భారతదేశంలో రూ.33.20 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేయగా, దేశీయ గ్రాస్ వసూళ్లు రూ.38.36 కోట్లకు చేరుకున్నాయి. విడుదలైన ఆరో రోజున కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్ర జోరు కొనసాగుతోంది. విదేశీ మార్కెట్లలో కూడా ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటివరకు ఓవర్సీస్‌లో ఈ చిత్రం రూ.17.35 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేసినట్లు ట్రేడ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఆరో రోజున ఒక్క రోజులోనే విదేశీ మార్కెట్ల నుంచి రూ.కోటికి పైగా వసూళ్లు రావడం విశేషం. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే మార్కెట్లలో సినిమాకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలం తర్వాత సమంత ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా యాక్షన్, ఫ్యామిలీ, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, శ్రీముఖి, శ్రీలక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజుషా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## నా బాడీ నా ఇష్టం అంటే..వాడి కళ్లు వాడి ఇష్టం

ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత, మరియు సమాజంలో స్వేచ్ఛ అనే అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీశాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ చెప్పే సమాధానాన్ని సునీత తప్పుబట్టారు. కమర్షియల్ సినిమా అయినా, ఎలాంటి సినిమా అయినా సమాజం పట్ల కొంత బాధ్యత కలిగి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సమాజంలో సినిమాని తిడితే, సినిమాలో సమాజాన్ని తిడుతున్నారు, సమాజం అలా ఉంది కాబట్టే తాము ఇలా సినిమా తీశామని మేకర్స్ చెబుతున్నారని సునీత పేర్కొన్నారు. ఇక ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న మై బాడీ మై రైట్ అనే స్లోగన్‌పై సునీత ప్రాక్టికల్ కోణంలో మాట్లాడారు. అమ్మాయిలు నా బాడీ నా ఇష్టం అని తమకు నచ్చిన బట్టలు వేసుకున్నప్పుడు, అవతలి వ్యక్తి చూసే చూపును కూడా వాడి కళ్ళు వాడి ఇష్టం అనాల్సి వస్తుందని, ఇందులో ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. ఎవరి ఇష్టం వారిదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టల పరిధిని పెంచుకోవడాన్ని లేదా తగ్గించుకోవడాన్ని తన దృష్టిలో అసలైన స్వేచ్ఛ అనరని సునీత తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయో చూసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం బట్టలు లేదా సిగరెట్లు తాగడం ఈక్వాలిటీ కాదని, సమాజంలో లేదా ఒక ఇంట్లో ఒక మహిళ తన అభిప్రాయాన్ని చెప్తే, దానికి పురుషులు ఎంతవరకు విలువ ఇస్తున్నారు అనే దానిపై పోరాడాలని సునీత అభిప్రాయపడ్డారు. పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై కూడా సునీత పరోక్షంగా ప్రస్తావిస్తూ ఎవరి ఒపీనియన్ వాళ్లది. ఎస్ చెప్పాలన్నా, నో చెప్పాలన్నా మన ఇష్టమే. కేవలం సినిమా ఇండస్ట్రీలోనే కాదు, నేను జనరల్ గా సొసైటీలో ఉన్న అమ్మాయిల గురించి కూడా మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక గీత గీయాలంటే, ఫుల్ స్టాప్ పెట్టాలంటే బలవంతం ఏమీ లేదు అని సునీత తెలిపారు.





## ధర్మన్‌లో రజనీ డాక్టర్ అవతారం

అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434